### జెసిబితో

# చోళమండలం ఒప్పందం

చెన్నై: మురుగప్పా గ్రూప్‌నకు చెందిన చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (చోళ) జెసిబి ఇండియా లిమిటెడ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు జెసిబి కస్టమర్లకు ఫైనాన్స్ సదుపాయాన్ని చోళ అందించనుంది. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా తమ కస్టమర్లకు మరింత మెరుగైన ఆర్థిక సదుపాయం లభిస్తుందని జెసిబి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ విపిన్ సోంధి తెలిపారు. ఇప్పటి వరకు దేశీయంగా 2.50 లక్షల జెసిబి యంత్రాలను విక్రయించినట్లు ఆయన చెప్పారు.